క్లుప్తంగా

గన్యాతండాలో వైద్యశిబిరం



జక్రాన్‌పల్లి: మండలంలోని గన్యాతండాలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తండాకు చెందిన అజ్మీర దూరిబాయి, బిక్యానాయక్ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు అజ్మీర ప్రకాశ్(కార్డియాలజిస్ట్) లక్ష్మి శైలజ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మెగా క్యాంపు నిర్వహించారు. 500 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. డాక్టర్లు శైలజ (గైనకాలజిస్ట్), రాజేశ్వర్(పల్మనరి మెడిసిన్), అశోక్(జనరల్ ఫిజిషియన్), చంద్రమోహన్(కార్డియాలజిస్ట్), సుజాత(ఆప్తాలజీ), అజ్మీర దీప్తి, తండా పెద్దలు శ్రీనివాస్, వినోద్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గడ్డం రాధాచరణ్‌రెడ్డి, నివేదితరెడ్డి దంపతులు అన్నారు. ఆదివారం ఆలయ ఆవరణలో తమ సొంత ఖర్చులతో హాల్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయ ఆవరణలో గార్డెనింగ్ కోసం 500 మొక్కలు నాటారు. ఆలయంలో గార్డెనింగ్ కోసం అవసరమైన నిధులను సమకూరుస్తామని తెలిపారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఈగ సందీప్, అబ్బగోని రవిగౌడ్, బక్కన్న, నర్సారెడ్డి, భూపతి, సాయరెడ్డి, అశోక్, గంగారెడ్డి పాల్గొన్నారు.

రచయితలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి

నిజామాబాద్ సిటీ: రాష్ట్రంలో అనేక మంది రచయితలు సమాజం కోసం రచనలు చేస్తున్నారని అటువంటి వారిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని తెరవే కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వేముల శేఖర్, సంజయ్ పాల్గొన్నారు.

ఆలయంలో సామగ్రి సరఫరాకు రేపు వేలం

నిజామాబాద్ రూరల్: మాధవనగర్ సాయిబాబా ఆలయంలో వివిధ సామగ్రిని సరఫరా చేసేందుకు ఈ నెల 29న వేలం నిర్వహిస్తున్నట్లు ఈవో శ్రీరాం రవీందర్‌గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదానం నిర్వహించేందుకు వంటచెరకు, టెంట్, వంట పాత్రలు సరఫరా చేసేందుకు, లడ్డు, పులిహోర తయారు చేయడానికి ఈనెల 29న ఉదయం 11 గంటలకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు టెండర్లు ఓపెన్ చేస్తారని తెలిపారు. రాత్రిపూట ఆలయానికి కాపలాదారుడిని నియమించేందుకు సెక్యూరిటీ ఏజెన్సీ ద్వారా టెండర్ నిర్వహిస్తామని, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

'ఎస్సీ వర్గీకరణతో ఆటలొద్దు'

నిజామాబాద్‌నాగారం: దళితులను వర్గీకరణ చేస్తామని ఆటలాడొద్దని, 2004లో సుప్రీం ఇచ్చిన తీర్పును అన్ని పార్టీలు గౌరవించాలని మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు అన్నారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ దళితులను వర్గీకరణ చేస్తామని అనడం సరికాదన్నారు. రిజర్వేషన్లు పెంచుతామని చెప్పడానికి స్వాగతిస్తున్నామన్నారు.

పేకాటస్థావరంపై దాడి

ఖలీల్‌వాడి: నగరంలోని విద్యుత్‌నగర్‌లో పేకాడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ అజయ్‌బాబు తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం అందడంతో దాడి చేసి నిందితులను అరెస్టు చేశామని వీరి నుంచి రూ.13,400 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను రూరల్ పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

మారుతినగర్‌లో..

నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని మారుతీనగర్‌లో పేకాటస్థావరంపై దాడి చేసి 12 మందిని అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ వెంకటనారాయణ ఆదివారం తెలిపారు. మారుతీనగర్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో దాడి చేసి 12 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. వీరి నుంచి రూ. 69,200 నగదు, 12 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. రూరల్ ఎస్‌హెచ్‌వో మహేశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నగరంలో మినీ స్టేడియం!

- రూ.3 కోట్లతో నిర్మాణం
- 29న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే బిగాల చేతుల మీదుగా భూమిపూజ



మినీ స్టేడియం భూమిపూజ కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకం

నిజామాబాద్‌నాగారం: పాత కలెక్టరేట్ కార్యాలయం తరలింపుతోపాటు క్రీడా మైదానాన్ని కూడా తొలగించాలని అధికారులు నిర్ణయించారు. దీంతో ప్రజలు, క్రీడాకారుల నుంచి తీవ్ర ఒత్తిడితో రావడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. పాత కలెక్టరేట్‌కు ఎదురుగా మున్సిపల్ కార్యాలయం పక్కన రూ.మూడు కోట్లతో మినీ స్టేడియం నిర్మాణానికి పూనుకుంది. దీనికి ఈ నెల 29న భూమి పూజ చేయనున్నారు. నగరంలోని పాత కలెక్టరేట్‌లో ప్రాంతంలో ఉన్న మినీ స్టేడియం మరి కొన్ని నెలలు మాత్రమే క్రీడాకారులకు అందుబాటులో ఉండనుంది. ఇప్పటికే కలెక్టరేట్ కార్యాలయాలు నూతన కలెక్టరేట్‌కు తరలించి 11 నెలలు గడిచింది. అప్పటి నుంచే మినీ స్టేడియం సైతం మార్చేస్తారని చెప్పారు. ఒక్క దశలో నెల రోజుల్లో మార్చే విధంగా ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే క్రీడాకారులు, ప్రజా సంఘాల నుంచి వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. స్టేడియాన్ని నగర శివారులో నిర్మిస్తామని చెప్పారు. ప్రస్తుతం కలెక్టరేట్ మినీస్టేడియం ఒకటిన్నర ఎకరాల్లోనే ఉంది. కొత్త స్టేడియాన్ని పెద్ద ఎత్తున నిర్మిస్తామని చెబుతూ వచ్చారు. మున్సిపల్ కార్యాలయం ఎంపీడీవో, రూరల్ తహసీల్దార్, డ్వాక్రా బజార్, ప్రెస్‌క్లబ్ తదితర నిర్మాణాలు తొలగించి నూతన స్టేడియాన్ని నిర్మించడానికి అడుగులు వేశారు.

అన్ని హంగులతో..

నూతన మినీ స్టేడియాన్ని అన్ని హంగులతో నిర్మించానికి ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రూ.మూడు కోట్ల నిధులు కేటాయించింది. ఈ ప్రాంతంలో సుమారు 3 ఎకరాల వరకు భూమి ఉన్నట్లు అంచనా వేశారు. ఇందులోనే పాత కలెక్టరేట్ మైదానంలో ఉన్న విధంగా స్టేజీ, బాక్సింగ్ కోర్టు, బాస్కెట్ బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్‌ట్రాక్‌లు నిర్మించనున్నారు. దీనితో పాటు స్టేడియానికి ఇరువైపులా క్రీడాకారుల కోసం టాయ్‌లెట్స్, డ్రెస్సింగ్‌రూం తదితర సదుపాయాలు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏడాదిలో అందుబాటులోకి...

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా మినీ స్టేడియానికి ఈ నెల 29న భూమిపూజ చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే శిలాఫలాకం సిద్ధం చేశారు. దీంతో పాటు ప్రెస్‌క్లబ్ నూతన భవనాన్ని సైతం రూ.కోటితో 310 గజాల్లో నిర్మించానికి ఏర్పాట్లు సైతం చేశారు. మినీ స్టేడియాన్ని ఏడాదిలో అందుబాటులో తేనున్నట్లు అధికారులు తెలిపారు.

రూరల్‌లో బీజేపీ గెలుపు ఖాయం

- అసోం ఎమ్మెల్యే తరంగ గొగొయి



మాట్లాడుతున్న తరంగ గొగొయి

సుభాష్‌నగర్: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని, కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పని చేయాలని అసోం ఎమ్మెల్యే తరంగ గొగొయి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో 8 రోజుల పాటు పర్యటించి పార్టీ పరిస్థితి, నిర్మాణం, పటిష్టతను పరిశీలించానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రూరల్‌లో బీజేపీ గెలుపునకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాజిరెడ్డిపై తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. దళితబంధు, బీసీ, మైనారిటీలకు రూ.లక్ష సాయం, గృహలక్ష్మి పథకాల్లో కమీషన్లు అడుగుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో బాజిరెడ్డి ఫెయిల్ అయ్యారన్నారు. నాలుగేళ్ల దళిత, గిరిజన, మహిళా, బలహీనవర్గాల ప్రజాప్రతినిధులను పక్కనబెట్టి అధికారిక కార్యక్రమాల్లో షాడో ఎమ్మెల్యేగా ఆయన కుమారుడు జగన్ వ్యవహరించారని విమర్శించారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, నియోజకవర్గంలో చివరి స్థానంలో కాంగ్రెస్ ఉంటుందన్నారు. పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, అసెంబ్లీ కన్వీనర్ పద్మారెడ్డి, నాయిడి రాజన్న, ద్యాప రవి పాల్గొన్నారు.

యోగా పోటీల్లో ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

మోపాల్: నగరంలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలురు, బాలికల యోగా పోటీల్లో మోపాల్ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు అర్హత సాధించారు. పాఠశాలకు చెందిన రాకేష్, సాయి, సాకేత్, సంజన, సాహితీ, హీన ఉత్తమ ప్రతిభతో పోటీలకు ఎంపికయ్యా రు. కాగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, పీఈటీ ఇందిర, సీనియర్ ఉపాధ్యాయులు నరేష్ అభినందించారు.

ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులన్నీ భర్తీ చేయాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,500 టీచర్ పోస్టులను మొత్తం వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ యూనివర్సిటీ పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 16,500 టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే 5,000 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం జీవో జారీ చేయడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో డీఎస్సీ కోసం నాలుగు లక్షల మంది నిరుద్యోగులు ఎదురు చూస్తుంటే, కొన్ని జిల్లాలకు జీరో పోస్టులు ప్రకటించడం దారుణమన్నారు. సంవత్సరాలుగా రూ.లక్షలు వెచ్చించి నిరుద్యోగులు కోచింగ్ తీసుకుంటున్నారని, ఎన్నికలు ఉన్నాయని బీఆర్‌ఎస్ ప్రభుత్వం నామమాత్రంగా పోస్టులు భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో వర్సిటీ పీడీఎస్‌యూ నాయకులు శివసాయి, రవీందర్, అక్షయ్, ఆకాశ్, రామకృష్ణ, రాకేశ్, హన్మాండ్లు, రాము తదితరులు పాల్గొన్నారు.

భాష మనిషి మనుగడకు జీవగర్ర



ఎర్రగాజులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రచయితలు

నిజామాబాద్ సిటీ: భాష మనిషి మనుగడకు జీవగర్ర అని రచయిత, ఆధ్యాత్మికవేత్త నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం మోపాల్ మండలం నర్సింగ్‌పల్లి ఇందూర్ తిరుమల ఆలయంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ, అక్షరయాన్ తెలుగు ఉమెన్ రైటర్స్ ఫౌండేషన్, మా పల్లె చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో రచయిత ఆధ్యాత్మికవేత్త నరసింహారెడ్డి, అక్షర ఫౌండర్ అయినంపూడి శ్రీలక్ష్మి, విశ్వైక, బాలవాగ్గేయకారిణి రాచూరి శ్రీ చందన, సిని గీత రచయిత ఆనంద్ విరించి పాల్గొన్నారు. డాక్టర్ శారద హనుమాన్లు రచించిన ఎర్ర గాజులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి కవయిత్రులు హరిప్రియ, కాట్రగడ్డ భారతి, శేర్ల సుజాత పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

సిరికొండ: కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు ఆకుల జగన్ తదితరులు నలభై మంది వరకు భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌస్, శ్రీధర్, సంతోష్‌నాయక్, ఉమ్మాజీ నరేష్, చంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

బాల్కొండ : ముప్కాల్, మండలంలోని కొత్తపల్లిలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ముప్కాల్ నుంచి దూాల గుట్ట మల్లన్న గుడి వరకు రోడ్డు విస్తరణ పనులకు, ముప్కాల్ నుంచి కొత్తపల్లి మీదుగా డబుల్ రోడ్డు పనులకు, మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, సీసీ డ్రైయినేజీ పనులకు, కొత్తపల్లిలో హెల్త్ సబ్‌సెంటర్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే ముప్కాల్ రూపరేఖలను మారుస్తామని తెలిపారు. ఎంపీపీ సామ పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ, వైస్ ఎంపీపీ ఆకుల చిన్న రాజన్న, కో ఆప్షన్ సభ్యుడు మునీరొద్దీన్, ఎంపీటీసీ పద్మ పాల్గొన్నారు.

నడిపల్లి తండాలో ఘనంగా తీజ్

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి తండాలో తీజ్ పండుగను ఆదివారం గిరిజనులు ఘనంగా నిర్వహించారు. పెళ్లికాని యువతులు, బాలికలు గోధుమ మొలకల బుట్టలను తలలపై ఎత్తుకుని పాటలు పాడుతూ.. సాంప్రదాయ నృత్యాలు చేశారు. ఊరేగింపుగా తండా శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ మోహన్, సర్పంచ్ బదావత్ ప్రమీల రాజేష్, ఉప సర్పంచ్ అనిల్ పాల్గొన్నారు.

ఓటరు నమోదు పరిశీలన



సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆర్డీవో రాజేంద్ర కుమార్ ఆదివారం పరిశీలించారు. కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యా లు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఓటరు నమోదుపై బీఎల్‌వోలకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ రవీందర్‌రావు, ఆర్‌ఐ గంగరాజం ఉన్నారు.

జీతాలు, పెన్షన్లు పెంచాలి

నిజామాబాద్‌నాగారం: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల ఆధారంగా ఉద్యోగుల, పెన్షనర్ల వేతనాలను 50% పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లను మభ్యపుచ్చేందుకు ఇదిగో పీఆర్సీ అదిగో ఫిట్మెంట్ అంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్



నిజామాబాద్ సిటీ: బ్రహ్మకుమారీ ఈశ్వరీ విద్యాలయం నాందేవ్‌వాడ కేంద్రంలో ఆదివారం రక్షా బంధన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి కేంద్రం నిర్వాహకురాలు సునీత బహెన్‌జీ రాఖీలు కట్టారు.

బీజేపీలో చేరిక



సుభాష్‌నగర్: నగరంలోని 27వ డివిజన్‌కు చెందిన వాల్మీకి సమాజ్ సభ్యులు ఆదివారం బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా సమక్షంలో బీజేపీలో చేరారు. శివప్రసాద్, పుట్టా వీరేందర్, ముత్తార్ సింగ్, దయానంద్ సురేష్, బట్టి కార్ ఆనంద్, మట్టం పవన్, గట్ల గంగాధర్, బోత్ శేఖర్ పాల్గొన్నారు.

ఘనంగా గాయత్రి యజ్ఞం



నిజామాబాద్ సిటీ: విశ్వ గాయత్రి యజ్ఞ సమితి ఆధ్వర్యంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఇంటింటా గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నగరంలోని వినాయక్‌నగర్‌లో యెర్రగుంట కృష్ణవేణి వంశీకృష్ణ దంపతులతో యజ్ఞం నిర్వహించారు. యజ్ఞ సమితి జిల్లా అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 17నుంచి సెప్టెంబర్ 13 వరకు ఇంటింటా గాయత్రి యజ్ఞాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

రక్షాబంధన్ సందర్భంగా ప్రత్యేక బస్సులు

ఆర్మూర్ టౌన్ : రక్షాబంధన్ పండుగ సందర్భంగా ఆర్మూర్ డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29 నుంచి ఉదయగిరి, కనిగిరి పామూరు, వింజమూరుకు, సికింద్రాబాద్ వరకు స్పెషల్ బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు.

రజకులను విస్మరించిన ప్రభుత్వం



మాట్లాడుతున్న రజక సంఘం నాయకులు

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం రజకులకు విస్మరించిందని, న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకుండా నిర్లక్ష్యం చేసిందని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మానస గణేష్ అన్నారు. ఆదివారం నగరంలోని గూపన్‌పల్లిలో రజక ఐక్య వేదిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యంత పేదరికంలో మగ్గుతున్న రజకులపై మానవతా దృక్పథంతో ఆలోచించని బీఆర్‌ఎస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ ఆందోళనకు సిద్ధం కావాలన్నారు. ఎన్నికలకు ముందు బీ ఆర్‌ఎస్ రజకులకు న్యాయం చేస్తుందని నమ్మి, రజక సామాజిక వర్గం మొత్తం తెలిపినట్లు చెప్పారు. కానీ ప్రభుత్వం తగిన న్యాయం చేయకపోవడంతో రజకులు బాధతో ఉన్నారన్నారు. పేద రజక నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం లోన్‌లు ఇవ్వాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో రజక సామాజిక వర్గం నుంచి ఒకరు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని తీర్మానించిన్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, అమర్, జీవన్, కల్యాణ్, రాజేందర్, అల్వాల దేవయ్య, ఎత్తొండ రమేష్, గంగాధర్, రమాదేవి తులసి, రేఖ, సుజాత పాల్గొన్నారు.

చట్ట సభలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలి



బండ ప్రకాశ్‌ను కలిసిన జిల్లా ముదిరాజ్‌లు

నిజామాబాద్‌నాగారం: చట్ట సభలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్‌ను జిల్లా ముదిరాజ్‌లు కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో సంఘం ఉమ్మడి జిల్లా ప్రతినిధులు ఆయనను కలిశారు. జిల్లా ముదిరాజ్ మత్స్యకారులకు చెరువుల సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలన్నారు. జిల్లా అధ్యక్షుడు మెతుకు శివకుమార్, కామారెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ ముదిరాజ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు భిక్షపతిముదిరాజ్ పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి



సర్టిఫికెట్లు అందుకున్న శిక్షకులు

నిజామాబాద్‌నాగారం: ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే జీవితంలో దేనినైనా సాధించవచ్చని డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో నగరంలోని ఓ హోటల్‌లో ట్రెయిన్ ది ట్రెయినర్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి శ్రీనివాస్ హాజరై ప్రసంగించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నేర్పాలన్నారు. శిక్షణలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన శిక్షణార్థులు పాల్గొనగా వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఇంపాక్ట్ కో ఆర్డినేటర్ నక్క నవీన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లాబిషెట్టి మహేష్, నిర్వాహకులు మహేందర్, వెంకటేష్, ఫణీంద్ర, నయన్, జిల్కర్ విజయానంద్ పాల్గొన్నారు.

నేటి నుంచి వేదసప్తాహ యజ్ఞ మహోత్సవం



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఆర్యసమాజ్‌లో సోమవారం నుంచి సెప్టెంబర్ 3 వరకు శ్రావణీ వేదసప్తాహ యజ్ఞ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఆచార్యులు సేర్ల దయానంద్ తెలిపారు. ఆదివారం ఆర్యసమాజ్‌లో జరిగిన సమావేశంలో సేర్ల దయానంద్ యజ్ఞ మహోత్సవం ఏర్పాట్లపై మాట్లాడారు. ఆర్యసమాజ్ అధ్యక్షుడు కరిపె సూర్య ప్రకాశ్, చౌటి నారాయణ, శ్రీనివాస్, వేదవీణ, తులసీదాస్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,850	వెండి (కిలో)	77,500
22 క్యారెట్స్	56,101		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	40	60	దోసకాయ	15	30
దొండకాయ	25	40	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	18	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	40	60	బీట్‌రూట్	35	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 గాండీవధారి అర్జున(తెలుగు)-10.40 1.30,4.30,7.30,10.30
- స్క్రీన్-2 కింగ్ ఆఫ్ కొత్త (తెలుగు)-9.50,4.15; జైలర్(తెలుగు)-1.05 7.35; గదర్-2(హిందీ)- 10.45
- స్క్రీన్-3 బెదురులంక(తెలుగు)-10.40; డ్రీమ్ గ్లర్-2(హిందీ)-1.40, 4.25, 10.25; కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)-7.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 కోక్(తెలుగు)- 10.05; గాండివధారి అర్జున(తెలుగు)-1.40 4.40,7.40,10.40
- స్క్రీన్-2 జైలర్(తెలుగు)- 12.00 10.00; గదర్-2(హిందీ)-3.25; డ్రీమ్‌గ్లర్(హిందీ)-7.00
- స్క్రీన్-3 గాండీవధారి అర్జున(తెలుగు)-9.50; డ్రీమ్ గ్లర్-2(హిందీ)-12.50; కోక్(తెలుగు)-3.50 10.20
- స్క్రీన్-4 డ్రీమ్ గ్లర్-2(హిందీ)-10.20 10.30; అఖిలా(హిందీ)-4.30; బెదురులంక-2012(తెలుగు)-1.20 7.20

- దేవి గాండివధారి అర్జున(తెలుగు)
- నటరాజ్ బెదురులంక(తెలుగు)
- లలితామహల్ కింగ్ ఆఫ్ కొత్త(తెలుగు)
- విజయ్ జైలర్(తెలుగు)